

సూర్య
www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,16 అక్టోబర్ 2025

8 పేజీలు

# కన్నతల్లిని,జన్మభూమిని మర్చిపోకూడదు

- మాదకద్రవ్యాలు నుండి యువతను కాపాడుకోవాలి
- నా తల్లిదండ్రులు,గురువులు మార్గదర్శకత్వం - స్నేహితుల ప్రేమ అపారం
- వీరవాసరం స్కూల్లో ఓనమాలు నేర్చి కేరళ డీజీపీగా పనిచేస్తున్న ఆజాద్ చంద్రశేఖర్





**వీరవాసరం,మేజర్‌న్యూస్:** పోలీసింగ్ అనేది నిరాడంబర అధికారిగా ఉండడమే కాకుండా, ప్రజల జీవితాలకు నమ్మకం కలిగించడం ఒక బాధ్యత అని కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం గ్రామంలో జన్మించి, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి రాష్ట్రస్థాయిలో ఒక అత్యున్నత పదవిలో పనిచేస్తున్న రావాడ ఆజాద్ చంద్రశేఖర్ కు వీరవాసరం గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బంధువులు, స్నేహితులు మధ్య మంగళవారం వీరవాసరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా సన్మానకార్యక్రమంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సుపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనసభ్యులు,పీఏసీ చైర్మన్ పులపర్తి రామాం జనేయులు, మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, వీరవాసరంపాఠశాలలోచదువుకున్న ఉన్నతఅధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసినసభలో కేరళ రాష్ట్ర డిజిపి రావాడ

- తరువాయి 2లో..

# పోలవరం ప్రాజెక్టు పనులు వేగం..



- చకచక డయాఫ్రం వాల్ నిర్మాణం
- పెండింగ్ పనులపై శ్రద్ధ
- ప్రధాన డ్యాం పనులకు సన్నాహాలు
- ఈ నెలాఖరున ప్రధాని మోది సమీక్ష ?

**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు. ఎట్టి పరిస్థితి ల్లో వచ్చే 2027 నాటికీ పనులు అన్నిటిని పూర్తి చేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. పనుల్లో అత్యంత కీలక మైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణంపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్ట్ పరిధిలో దీని నిర్మాణం కోసం రేయింబగళ్లు

- తరువాయి 2లో..

# పెట్రోలియం, సహజవాయువు స్టాండింగ్ కమిటీ సమావేశం

- హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఢిల్లీ/ఏలూరు,సూర్య బ్యూరో :** పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశం బుధవారం ఢిల్లీలో పార్లమెంట్ హౌస్‌లోని కమిటీహాల్లో జరిగింది. ఈ సమావేశానికి స్థాయీ సంఘం సభ్యుడిగా ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హాజరయ్యారు. సమావేశంలో కమిటీ చైర్మన్ తత్కరే సునీల్ దత్తాత్రే, పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ అధికారులు, పెట్రోలియం రంగంలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్ల (పీస్ యు) ప్రతినిధులు,ఇతర అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.

# జిఎస్టీ ఫలాలు ప్రజలకు చేరి, ఆర్థికంగా బలోపేతం కావాలి

- వైభవంగా 'హేలాపురి ఉత్సవం' గ్రాండ్ షాపింగు ఫెస్టివల్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక సిఆర్‌రెడ్డి కళాశాల గ్రౌండులో బుధవారం సాయంత్రం పండుగ వాతావరణంలో జరిగిన మూడవ రోజు హేలాపురి ఉత్సవం గ్రాండు షాపింగు ఫెస్టివల్‌ను జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి సందర్శించారు. ప్రతి స్టాల్‌ను సందర్శించి,స్టాల్‌లో ఉన్న వస్తువులు పాతధర,కొత్తధర తేడాను గమనించి, ఇదే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కొన్ని వస్తువులను జిల్లా కలెక్టరు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థిని, విద్యార్థులుచే ప్రదర్శించిన నృత్యాలు ప్రజలుతో కలిసి జిల్లా కలెక్టరు తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ ద్వారా తీసుకువచ్చిన సంస్కరణలు నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలు వారికి ప్రతినెల కొంత ఆదాయం పొందుతారని

- తరువాయి 2లో..

# 'మేడవరపు' కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ విజయమ్మ



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** చింతలపూడి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దివంగత మేడవరపు అశోక్‌శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తల్లి వైఎస్. విజయలక్ష్మి బుధవారం పరామర్శించారు. మండలంలోని కళ్లచెరువులోని అశోక్ స్వగృహానికి వచ్చిన విజయలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతోన్న అశోక్ తల్లి మేడవరపు వరాలమ్మను పరామర్శించడంతో పాటు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైఎస్.విజయలక్ష్మిని కలిసిన వారిలో కామవరపుకోట జడ్పీటీసీ కడిమి రమేష్, రామన్న పాలెం వైసీపీ సీనియర్ నేత ఉప్పలపాటి శ్రీనివాసరావు, అన్నపనేని రాజశేఖర్, ఆరుమళ్ల ధర్మ, వీరరాఘవులు తదితరులు ఉన్నారు.

# ఆక్రమణలకు గురి అవుతున్న సంత చెరువు





కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూమి కళేబరాల షాపుల ఆవాసాలుగా మారుతున్నాయని రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రయాణికులకు దుర్గంధం దుర్వాసన వెద జల్లుతున్నాయని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం మండలం ఎర్రంపేట గ్రామంలో సంతచెరువును చదునుచేసి ఆక్రమించు కుంటున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. రోడ్డు వెంబడి సుమారు 5,6 కళేబరాల దుకాణాలను నెలకొల్పడంతో ప్రభుత్వ భూమి అన్యా క్రాంతమవుతుందని కళేబరాల నుంచి వచ్చే వ్యర్థాలను చెరువులో వెయ్యటం వలన పశువులు దాహార్తి కూడా చెరువు నీరు ఉపయోగపడటం లేదని పశువుల కాపరులు అంటున్నారు.

ప్రధాన రహదారి వెంబడి చెరువును ఆక్రమించుటవలన ప్రభుత్వా ఖజానాకు గండిపడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు .సంబంధిత అధికారులు సంత చెరువు గట్టు వెంబడి ఆక్రమణకు గురి అవ్వకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జిఎస్టీ ఫలాలు ప్రజలకు చేరి,ఆర్థికంగా బలోపేతం కావాలి

**మొదటిపేజి తరువాయి**

అన్నారు.ప్రజలకు పెద్దఎత్తున మేలు జరుగుతుందని, జీఎస్టీ సంస్కరణలతో మేక్ఇన్ఇండియాకు ఊతమిస్తూ భారతీయ, రాష్ట్ర బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్‌లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడ తాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ,రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని,ఈ సంస్కరణలు ప్రతిఇంటికీ మంచి ఆదాయం పెరుగుతుందని అన్నారు.జిఎస్టీ ద్వారా ప్రతి కుటుంబానికి నెలసరి రూ.5వేలు నుండు 15 వేలు ఆదాయం పొందుతారని తెలిపారు. నిరుపేదలు, మధ్య తరగతి ప్రజలు జీవితాలకు వెలుగులు నింపటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు అమలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ, ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,వాణిజ్యపన్నులశాఖ జాయింటు కమీషనరు నాగార్జునరావు, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, ఉపరవాణా కమీషనరు షేక్ కరీం,నగరపాలక కమీషనరు ఏ.భానుప్రతాప్,కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు జి.నాగేశ్వర రావు, వివిధశాఖలు అధికారులు,ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యి వివిధ రకాలు వస్తువులు కొనుగోలు చేశారు.

# గోకులం షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వం



**బుట్టాయగూడెం,మేజర్ న్యూస్:** పశుపోషకుల సంక్షేమం, పాల ఉత్పత్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.మండలంలోని దొరమామిడి గ్రామంలో రూ.2కోట్ల 50లక్షల అంచనా వ్యయంతో మంజూరైన గోకులం షెడ్ల నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. పశుపోషకుల సంక్షేమం,పాల ఉత్పత్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గోకులం షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే రైతులకు, పశుపోషకులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు,గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ,నాయకులు జి.ఎస్.నాయుడు, మనోహర్,తీగల గోపాలకృష్ణ,పూనెం రాజా తదితరులు పాల్గొన్నారు.

# నా భర్త హత్య వెనక కుట్ర కోణం వెలికి తీయాలి..

**– పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు..**



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాలలో వ్యాపారం నిర్వహిస్తూ ఏలేశ్వరంలో నివాసం ఉండే బొద్దిరెడ్డి వెంకటేశ్వర్లు ఈనెల మూడో తేదీన నర్సీపట్నం ప్రాంతంలో బూదరాల అనే గ్రామం ఘాటీ వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కాగా ఏలేశ్వరానికి చెందిన రాజా రమేష్ అనే వ్యక్తి కోడిపందాలు నెపంతో ఇంటి నుంచి కారులో తీసుకెళ్లినట్లు పోలీస్ దర్యాప్తులో తేలింది. ఇది ఇలా ఉండగా సదరు రాజా రమేష్ అనే వ్యక్తి పురుగులు మందు సేవించి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. దీనిపై పోలీసులు విచారణ చేయగా తానే వెంకటేశ్వర్లుని కూల్ డ్రింకులో మత్తుమందు కలిపి ఉద్దేశపూర్వకంగా హతమార్చినట్లు వాంగ్మూలం ఇచ్చాడు. అతను ఆసుపత్రి నుంచి కోరుకుని డిశ్చార్జ్ కాగా మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు నేతృత్వంలో కేసు నమోదు చేసి ఈనెల 14న రాజా రమేషును కోర్టులో హాజరు పరిచారు. కేవలం డబ్బు కోసమే ఈ పన్నాగం పన్ని హతమార్చి నట్లు పోలీస్ విచారణలో తేలింది. అయితే వెంకటేశ్వర్లు హత్య వెనక బలమైన కుట్ర కోణం దాగుందని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హత్యకు పాల్పడిన రాజ రమేష్ అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా తమకు పరిచయం ఉందని రేకు షెడ్లు నిర్మాణం నిమిత్తం పలుమార్లు తమ ఇంటికి వచ్చినట్లు కేవలం డబ్బు బంగారం కోసం ఇంత కిరాతకానికి పాల్పడే వ్యక్తి కాదని, అలాగే ఒకే ఒక వ్యక్తి తన తండ్రిని కిరాతకంగా చంపి అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని పడేయడం సాధ్యం కాదని, ఈ హత్య వెనక దాగివున్న నిజాన్ని వెలికిదీసి దీని వెనకున్న ప్రతి ఒక్కరిని బయట పెట్టాలని వారు కోరుతున్నారు. అలాగే గిరిజన ప్రాంతంలో వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న వెంకటేశ్వర్లు మృతి చెందడంతో తమ కుటుంబ వీధిని పడిందని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. మృతుడికి కూతురు కొడుకు ఉండగా వారి పిల్లలను చదివించే బాధ్యత వెంకటేశ్వర్లు దేనని ఇప్పుడు వారి పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఏది ఏమైనా వెంకటేశ్వర్లు హత్య వెనక కుట్ర కోణాన్ని బయటపెట్టి తమకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కన్నతల్లిని,జన్మభూమిని మర్చిపోకూడదు

**మొదటిపేజి తరువాయి**

ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదువుకున్నానని, కేరళ రాష్ట్రం డీజిపిగా ఎదగడానికి ప్రధాన కారణం గురువులు, ఊరి ప్రజల ఆశీస్సులే కారణం అన్నారు.ఇదేఊరిలో నాతోపాటు ఇంట్లో పూర్తి చేసుకున్న ఎం.సుబ్బారెడ్డి, చికిలే సుధాకర్, నేనుఆల్ ఇండియా సర్వీసులకు ఎంపిక రావడం,వివిధ రాష్ట్రాల్లో అత్యున్నత పదవులలో ఉండడం వీరవాసరం ఖ్యాతి దేశం మొత్తం తెలిసిందన్నారు.జీవితం అనేది శక్తి, సమయం భవిష్యత్తుగా వర్ణించారు. నేను సాధారణ విద్యార్థిని ఐపీఎస్ సాధించడంలో యోగ్యత,యోగం కూడా కలిసిఉన్నాయన్నారు.దానగుణం ఔన్నత్యానికి, వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. పొలం పనులు కూడా చేశానని, విద్యార్థులు గురువుల ఉపదేశాలలు, మార్గదర్శకంలో ఎంతో సాధించగలరన్నారు. ఈసందర్భంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ,అధ్యాపకు లకు కృతజ్ఞతలు తెలిపారు.

కేరళరాష్ట్రంలో పెద్ద ఛాలెంజింగ్‌గా ఉన్న, ప్రజల పక్షాన కృషి చేశానని,కృషిచేస్తూనే ఉంటానని ఈసందర్భంగా తెలిపారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేరళ డిజిపిగా రావాడ ఆజాద్ చంద్రశేఖర్ పశ్చిమగోదావరి జిల్లావాసి కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు.

మన ప్రాంతం వారు కేరళ డీజీపీగా ఉండటం ఉమ్మడి, తెలుగు రాష్ట్రాలు ప్రజలు ఎంతో అభినందించవలసిన విషయం అన్నారు.శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్ పునపర్తి రామాంజ నేయులు మాట్లాడుతూ నా నియోజ కవర్గంలోని వ్యక్తి ఒక రాష్ట్రానికి డిజిపిగా కావడంఎంతో గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మీరు మరిన్నిఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి వీరవల్లి గోపాలకృష్ణ, జిల్లా సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ పీతల సుజాత, పాఠశాల, కళాశాల పూర్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, స్థానిక పెద్దలు, నాయకులు, ప్రజలు, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పనులు వేగం..

**మొదటిపేజి తరువాయి**

కష్ట పడుతున్నారు. నవంబర్ నాటికిప్రధానడ్యాంనిర్మాణం సన్నాహాలు ప్రారంభమావుతాయి. ఈ నెలాఖరున పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతి పై ప్రధాని మోదీ ఉన్నత స్థాయి సమీక్ష జరిగే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు కు సంభందించిన అన్ని పనులుపై కూడా నివేదికలు సిద్ధం చేస్తున్నారు. వాస్తవానికి పోలవరం పనుల్లో డయా ఫ్రమ్ వాల్ ఇంతకుముందు గోదావరి వరదలకి దెబ్బతినకుండా ఉంటే ఇప్పటికే ప్రధాన డ్యాం నిర్మాణం ఆరంభమై ఉండేది.

ఇప్పటికే కేంద్ర జలవనరులమంత్రి సైతం ఎప్పటికప్పుడు పరిస్థితి మాదింపు చేస్తున్నారు. వారం క్రితమే రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ముఖ్య అధికారులుతో సమీక్ష జరిపారు. పనుల్లో వేగం పెంచాలిసిందిగా ఆదేశించారు.దీనికి తోడు ప్రాజెక్టు పరిధిలో నిర్వశితులకు పరిహారం విషయంలోను ఈమధ్య శ్రద్ధ పెట్టారు.ఈ ఏడాది పోలవరం ప్రాజెక్టుకు నిధులు సమాకూ ర్చారు.మరిన్ని నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఈమధ్యకేంద్ర ఆర్థికమంత్రి నిర్మలను కలిసి అభ్యర్డించారు.

**ప్రధాన డాంకు సన్నాహాలు**

– వచ్చే నవంబర్ నాటికీ పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాంనిర్మాణంకు వీలుగా సన్నాహాలకు దిగుతున్నారు. డయా ప్రం వాల్ పనులు ఒకవైపు సాగు తుండగా,ఇంకో వైపు డయా ప్రంవాల్‌కు అటుఇటు ఉన్న గైడ్‌వాల్ బ్లాక్‌లను తొలగిస్తున్నారు.

డయాప్రం వాల్ మీదుగా ప్రధాన డాం నిర్మాణం జరగ నుండగా నిపుణులు సూచనలు మేరకు ఇంజనీరింగ్ అధికారులు నిర్ణయాలు అమలు చేస్తున్నారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం (ఈ.సి.ఆర్.ఎఫ్) నిర్మాణ ంకు అనువైన పరిస్థితి ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల నడుమ డయాఫ్రం వాల్ పై ప్రధాన డ్యాం నిర్మిస్తారు. ఇప్పటికి ఈ పనులు ప్రారంభానికి అనువుగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# 22 నుండి 'శ్రీమద్ది' దేవస్థానంలో కార్తీక మాస మహోత్సవాలు

## – సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మండలంలోని గుర్వాయిగూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో ఈనెల 22వ తేదీ బుధవారం నుండి నవంబర్ 20వ తేదీ గురు వారం వరకు కార్తీకమాస మహోత్సవాలు, ద్వాత్రింశత 32వ వార్షిక సప్తాహ మహోత్స వములు ఘనంగా నిర్వహిస్తున్నామని సహాయ కమిషనర్,కార్య నిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు. ఈవో చందన మేజర్ న్యూస్ జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రతినిధి కె వి.రమణా రావుతో మాట్లాడుతూ మహోత్సవములు సందర్భంగా దేవస్థానంలో నిర్వహించే పూజా కార్యక్రమాలను వివరించారు. ఈ నెల 24వ తేదీ శుక్రవారం నుండి 31వ తేదీ శుక్రవారం వరకు వార్షిక సప్తాహ మహోత్సవములు జరుగునని తెలిపారు.హనుమద్ హెూమాలు, సువర్చలా హనుమద్ కళ్యాణం –ఆలయంలో ఈనెల 26 నవంబర్ 2,9,16 తేదీ ఆదివారలలో హనుమద్ హెూమములు, సువర్చలా హనుమద్ కల్యాణాలు వైభవంగా జరుగు తున్నాయన్నారు.లక్ష తమలపాకుల పూజలు –లక్ష తమలపాకుల పూజలు ఈ నెల 27న, వార్షిక పూజ నవంబర్ 3,10,11 తేదీ సోమవారాల్లో ఆర్జితంగా జరుగుతాయని తెలిపారు.విశేష లక్ష పుష్పార్చనలు –ఆలయంలో ఈనెల 22,29 నవంబర్ 5,12,19 తేదీ బుధవారాల్లో సామూహికంగా విశేష లక్ష పుష్పార్చనలు జరుగుతాయని తెలిపారు.

– విశేష పంచామృత అభిషేకాలు –విశేష అభిషేకములు ఈ నెల 25, నవంబర్ 1,8,15 తేదీ శనివారాల్లో సామూహికంగా జరుగు తున్నాయన్నారు. ఈ నెల 27 సోమవారం గ్రామోత్సవం జరుగుతుందన్నారు. నవంబర్ 18 మంగళవారం సాయంత్రం 7 గంటలకు స్వామివారి పుష్కరిణిలో " విశేష తెప్పోత్సవం " జరుగు తుందన్నారు. మండల హనుమద్ దీక్షలు –ఈ నెల 23 గురువారం నుండి 25వ తేదీ శనివారం వరకు మండల హనుమద్ దీక్షలు,నవంబర్ 12 బుధవారం నుండి 14వ తేదీ శుక్రవారం వరకు అర్ధ మండల దీక్షలు స్వీకరించవచ్చునాని తెలిపారు.

– పంచామృత అభిషేకం,హనుమద్ హెూమం –శ్రీ స్వామి వారి సన్నిధిలో ప్రతి శనివారం పంచామృత అభిషేకం ప్రతి ఆదివారం హనుమద్ హెూమం నిర్వహిస్తున్నామని, ఈ హెూమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని వివరించారు. రాష్ట్ర దేవాలయ,ధర్మాదాయ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమ మహోత్సవములు సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశామని,నిత్యాన్నదానం కూడా నిర్వహించటం జరుగుతుందని సహాయ కమిషనర్,కార్య నిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు. ఈ కార్యక్రమంలో యావన్మంది భక్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి,తీర్థ ప్రసాదములు స్వీకరించాలని ఆమె కోరారు.

## లో గ్రేడ్ వర్జీనియా పొగాకు కిలోకు రూ. 300 ధర కల్పించాలి



జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :లో గ్రేడ్ వర్జీనియా పొగాకు కిలోకు రూ.300 ధర కల్పించాలని రైతుల వద్దనున్న వర్జీనియా పొగాకును పూర్తిగా కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తాడువాయిలో జరిగిన రైతు సంఘం మండల సమావేశం మండల అధ్యక్షులు అనపర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ లో గ్రేడ్ వర్జీనియా పొగాకుకు కనీసం ధర కల్పించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్జీనియా పొగాకు కొనుగోలు వేగవంతం చేసి, లో గ్రేడ్ పొగాకుకు కనీస ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 30,31 తేదీలలో జంగారెడ్డిగూడెంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, మండల ఉపాధ్యక్షులు బోడిక రామచంద్ర రావు,జల్లి ప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు

## పూళ్ళలో సి.పి.ఆర్ చికిత్స పై అవగాహన



భీమడోలు,మేజర్ న్యూస్: గుండె ,శ్వాసకోశ అనారోగ్య ఇబ్బందులు ఏర్పడినప్పుడు తొలుత అరగంటలో అందించే ప్రాథమిక ప్రత్యేక వైద్య సేవలు ప్రాణాలను కాపాడతాయని, పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి లక్ష్మణరావు తెలిపారు.పూళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని నెంబరు రెండు హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వద్ద కార్డియో పల్మనరీ రెసిటేషన్ (సి.పి.ఆర్) చికిత్స పై అవగాహన కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి గుండె,శ్వాసకోశ ఇబ్బందులతో ఇబ్బందులు పడే వారికి అందించవలసిన వైద్య సేవలపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు శ్రీనివాసరావు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తిమదన్ ఆధ్వర్యంలో సొంత వ్యయంతో గోతులు పూడ్చించిన జనసేన కార్యకర్తలు




భీమడోలు,మేజర్ న్యూస్: భీమడోలు జంక్షన్ నుంచి జాతీయ రహదారిని అనుసంధానం చేసే రోడ్డు భవనాల శాఖకు చెందిన రోడ్డు శిథిలమయింది. గోతులతో నిండింది. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన జనసేన కార్యకర్తలు, ఇతర కూటమి నాయకులు , ఆ పార్టీ మండల అధ్యక్షులు పత్తిమదన్ ఆధ్వర్యంలో స్వంత వ్యయంతో రోడ్డుపై గల గోతులను పూడ్చే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పత్తి మదన్ మాట్లాడుతూ, రోడ్డుపై గల గోతులను పూడ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించినప్పటికీ అధికారులు సాకులు చూపి పనులు చేపట్టలేదని తెలిపారు. ఇదేవిధంగా కూటమికి చెందిన పలువురు ప్రముఖులు ఇదే విషయమై డివిజనల్ స్థాయి అధికారులతో మాట్లాడారని, అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల పడుతున్న ఇబ్బందులను గమనించిన జనసేన పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా సొంత వ్యయంతో రోడ్డుపై గల గోతులను పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఇదే నేపథ్యంలో కొన్ని నెలల క్రితం ఇదే రోడ్డు మరమ్మతుకు లక్షలాది రూపాయల వ్యయంతో మరమత్తు పనులను చేపట్టినప్పటికీ, నాణ్యతా ప్రమాణాలు లేని కారణంగా కొద్దికాలంలోనే రోడ్లు పాడయ్యాయని తెలిపారు. ఇకనైనా శాసన సభ్యులు, కూటమి ప్రముఖుల చొరవతో రోడ్డు మరమ్మతులకు అదనపు నిధులు విడుదల కానున్నాయన్న సమాచారం వచ్చిన నేపథ్యంలో ఆర్అండ్బి అధికారులు ఇకనైన నాణ్యత ప్రమాణాలతో రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని కోరారు.

## అబ్దుల్ కలాం జీవన విధానం విద్యార్థులకు ఆదర్శప్రాయం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పుట్టినరోజు పురస్కరించు కొని బుధవారం జాతీయ విద్యార్థులదినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం ఎంతో సంతోష దాయకంగా ఉందని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్నాల సోమశేఖర్ అన్నారు. పాఠశాల నందు గల అబ్దుల్ కలాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవిత విశేషాలను వివరించారు. పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ శివప్రసాద్,సెక్రెటరీ ఎంఏ నబీ,తదితరులు ప్రసంగించారు. రాష్ట్రపతి జీవన విధానం ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకంపై విద్యార్థులకు అవగాహన



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : పుట్టగొడుగుల పెంపకం అనేది పాఠ్యాంశంలో భాగమే కాకుండా వ్యాపారంగా కూడా అభివృద్ధి చేస్తూ మంచి ఆదాయాలను పొందుతున్నారని జంగారెడ్డిగూడెం సి.ఎస్.టి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ బాబు అన్నారు.కళాశాలలో బుధవారం వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం ఉపన్యాసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంనకు ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు అధ్యక్షత వహించి, పుట్ట గొడుగుల పెంపకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.వృక్షశాస్త్ర అధ్యాపకురాలు సిహెచ్ షాలిని మాట్లాడుతూ పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఏ విధంగా సహాయపడుతున్నాయో వివరించారు. అతిథి ఉపన్యాసం ఎస్ఆర్ సివిఆర్ అటానామస్ కాలేజీ విజయవాడ లెక్చరర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి వినిపించారు. పుట్టగొడుగుల ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు,భౌతిక శాస్త్ర అధ్యాపకులు టీవీ రాంబాబు,ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,వృక్షశాస్త్ర విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ గ్లాసులు,బీర్ బాటిళ్లతో మురికి కూపంలా బ్రాందీ షాపు పరిసరాలు



పెనుగొండ, మేజర్ న్యూస్ : పెనుగొండలో బ్రాందీ షాపు పక్కన భారీగా పేరుకుపోయిన ప్లాస్టిక్ బాటిళ్లు, గ్లాసులు, మరియు బీర్ బాటిళ్లు స్థానికులను ఆందోళనకు గురిచేస్తు న్నాయి.శుభ్రత లేకుండా, అసహ్యంగా కనిపిస్తున్న ఈ ప్రాంతం పర్యావరణానికి ముప్పుగా మారుతోంది. ప్రతి రోజు మద్యం కొనుగోలు కోసం వచ్చే ప్రజలు అక్కడే ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లు పారవేస్తుండటంతో, పరిసరాలు మురికిగా మారుతున్నాయి. ఇది కేవలం దృష్టికి అసహ్యంగా ఉండడమే కాదు, భవిష్యత్తులో మట్టి, నీటి కాలుష్యానికి దారితీయవచ్చు.ఇది మద్యం షాపు నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. పరిసరాల శుభ్రత కోసం మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బ్రాందీ షాపు నిర్వాహకులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు బాధ్యత వహించాలి.

# రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన,అప్రమత్తతే ఆయుధం




– ఆశ్రమ క్యాన్సర్ కేర్ సదస్సులో డిఎం అండ్ హెచ్ఓ డా.అమృతం

**ఏలూరు,మేజర్ న్యూస్:** అవగాహన, అప్రమత్తత ద్వారానే కేన్సర్ ను ఎదుర్కోగలమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పై.జె. అమృతం అన్నారు. ఆశ్రమ ఆసుపత్రిలో ఆశ్రమ క్యాన్సర్ కేర్ ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ అవగాహనా సదస్సును బుధవారంనిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారిణి డా.పి.జె. అమృతం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్ ప్రస్తుత రోజుల్లో ఎక్కువగా ప్రభలుతోందని,అవగాహన లేక పోవడం వలన చాలా మంది స్త్రీలు ఇబ్బందులు పడి, ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేసారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు అవగాహనా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నామని, అవగాహనేఆయుధమని తెలియజేసారు.ఆశ్రం హాస్పిటల్స్,సి.ఇ.ఒ. డా.కె.హనుమంత రావు మాట్లాడుతూ ఆశ్రంక్యాన్సర్ కేర్ ద్వారా ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని,ఆశ్రం క్యాన్సర్ కేర్ తరపున ప్రాధమిక స్థాయిలో క్యాన్సర్ను గుర్తించేందుకు స్క్రీనింగ్ శిబిరాలను, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలియజేసారు. ఆశ్రం క్యాన్సర్ కేర్ ద్వారా రొమ్ము క్యాన్సర్ చికిత్స పొందిన జి.లలిత,బి.వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ కేన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకోవడంవలన క్యాన్సర్‌పై పోరాడి విజయం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్టు డా.సింధు,డా.సారధి, సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.శైలజ, డా.చంద్ర శేఖర్, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డా. కణ్మణి, డా.మౌనిక, డా.ధాత్రి,ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డా.చేబ్రోలు శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.వేణుగోపాల్‌రాజు, మెడికల్‌సూపరింటిండెంట్ డా.శాంతయ్య,డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.హారీష్ గౌతమ్, గ్రూప్ సి.ఒ.ఒ.రాజరాజన్, ఇతర వైద్యలు సిబ్బంది,వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## పుంతల ముసలమ్మ ఉత్సవాన్ని ప్రారంభించిన కొవ్వలి ఫౌండేషన్ నాయుడు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 7 వ వార్డులో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి దసరా మహో త్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన అమ్మవారి ప్రభోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గరగల నృత్యములతో,పులి డాన్సులతో,కాళికామాత నృత్యం బుట్ట బొమ్మలతో అతి వైభవముగా జరిగిన అమ్మవారి ఉత్సవ ఊరేగింపును నాయుడు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన టౌన్ ప్రెసిడెంట్ కోటిపల్లి వెంకటేశ్వరరావు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటిపల్లి రాంబాబు, గుగ్గిలపు బుజ్జి,చినిమిల్లి త్రిమూర్తులు, గంటా సత్యనారాయణ, ఎన్ డి ఏ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** భారత పదకొండవ రాష్ట్రపతి,మెసేయల్ మాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని స్థానిక పాలకొల్లు మాంటిసోరి స్కూలు,జూనియర్ కళాశాల విద్యార్థులు ఘనంగనిర్వహించారు.స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్లో ఉన్నఅబ్దుల్ కలాం పార్క్‌ను సందర్శించి, ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా విద్యాసంస్థలు డైరెక్టర్ కె.వి కృష్ణ వర్మ మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేదరికంలో పుట్టినప్పటికీ కూడా తనకు ఉన్నటువంటి కృషి పట్టుదలతో ఉన్నత విద్యావంతుడై డిఆర్‌డిఓలో శాస్త్రవేత్తగా సమున్నతమైన సేవలు అందించి, భారత అంతరిక్ష పరిశోధనా ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం తదనంతరం రాష్ట్రపతిగా సేవలందిస్తూ ఎందరో రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలచారన్నారు.ఈ కార్యక్రమంలో మరో డైరెక్టర్ చిలుకూరి కుమార్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**కైకలూరు,మేజర్ న్యూస్ :** క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్-1లో కైకలూరు శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మ్యాచ్ అసెస్మెంట్ టెస్ట్‌లో 34 సెలక్షన్లు, ఫిజిక్స్ అసెస్మెంట్స్ లో 22 సెలెక్షన్లు , కెమిస్ట్రీ అసెస్మెంట్స్లో 34 సెలెక్షన్స్ తో మొత్తం 90 సెలక్షన్లు సాధించి రాజమండ్రి జోన్ లోనే సెకండ్ ప్లేస్‌లో నిలిచారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి.సురేంద్ర మాట్లాడుతూ ఇలాంటి ఎన్నో అద్భుత విజయాలు సాధించాలని సెలక్షన్ సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎం ఎస్ పార్థసారధి, ఏలూరు రీజనల్ ఇంచార్జ్ సిహెచ్ ఉదయభాస్కర్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, పాఠశాల డీన్ పీనరేష్ కుమార్,జి. ఏసుబాబు, పి.దానయ్య, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెల్ల చేతికర్ర దినోత్సవంపై అవగాహన



**ఏలూరు,మేజర్‌న్యూస్:** దొండపాడు నందు గల ఉమా ఎడ్యుకేషన్ అండ్ టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారు బుదవారం స్థానిక సర్వజన ఆసుపత్రిలో నేత్ర వైద్యం విభాగం నందు 'ప్రపంచ తెల్ల చేతికర్ర దినోత్సవం' సందర్భంగా అవగాహనా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అసిస్టెంట్ ప్రొఫెసార్లు డా.సత్యనారాయణ,డా.అరుణ పాల్గొన్నారు. అనంతరం డా.సత్యనారాయణ మాట్లాడుతూ అంధులు (దృష్టి లోపం ఉన్నవారు) తమ రోజువారీ జీవితంలో స్వాతంత్ర్యంగా ఆత్మవిశ్వాసంతో సురక్షిత ప్రయాణాన్ని సాధించేందుకు తెల్ల చేతికర్ర దోహదపడుతుంది.తెల్ల చేతికర్ర అనేది అంధులకు తమ దారిని తెలుసుకోవడానికి అడ్డంకులను గుర్తించడానికి ఉపయోగ పడుతుందన్నారు.అనంతరం సంస్థ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెల్ల చేతికర్ర అంధుల చలన స్వేచ్ఛ,భద్రతకు హామీ ఇస్తుందని,అంధులకు సమాజంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని" పిలుపునిచ్చారు. ఈసందర్భంగా,అవగాహన పెంచేందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అంధుల సంక్షేమంకోసం డి.డి.ఆర్.సి.అందిస్తున్న సేవలను గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏలూరు సర్వజన ఆసుపత్రి సిబ్బంది, డి.డి.ఆర్.సి సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ లో పతకాల పంట పండించిన అక్కా చెల్లెళ్లు






– జిల్లా స్థాయి పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించిన చాతుర్య,రష్మిక

**కైకలూరు,మేజర్ న్యూస్ :** అత్యుత్తమ ప్రదర్శనతో ప్రతిభను చాటుతూ తాజాగా జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రెండు బంగారు, మూడు వెండి వెరసి 5 పతకాలతో జ్ఞాన చాతుర్య,రామ రష్మిక ప్రియ పతకాల పంట పండించారు.కైకలూరుకు చెందిన అశ్రిత ఆక్వా ల్యాబ్ అధినేత కట్టా అగస్తేశ్వరరావు - నాగశ్రీ దంపతుల కుమార్తె కె.జ్ఞానచాతుర్య9, కెరామరష్మికప్రియ 7 స్థానిక నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చదువుకుంటున్నారు. చాతుర్య 5వ తరగతి చదువుతుండగా, రష్మిక మూడో తరగతి చదువుతోంది.ఈ క్రమంలో అగస్తేశ్వరరావు తమ పిల్లలకు స్కేటింగ్పై ఉన్న ఆసక్తిని గమనించి శిక్షణ ఇప్పిస్తున్నాడు. ఈ ఏడాది జూన్ నెల నుంచి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ఎస్ఆర్కెఆర్ కాలేజీలో, వెస్ట్బెర్రీ స్కూల్లో జరుగుతున్న స్కేటింగ్ శిక్షణకు తీసుకువెళుతున్నారు.వారంలో నాలుగు రోజులపాటు అక్కడ శిక్షణ పొందిన అక్కాచెల్లెళ్లు జ్ఞానచాతుర్య,రామ రష్మిక ప్రియ అతి తక్కువ సమయంలో తమ ప్రతిభకు పదునుపెట్టారు. పట్టుదలతో స్కేటింగ్లో అత్యుత్తమ శిక్షణ పొందారు.

ఈ నేపథ్యంలో ఈనెల 11,12 తేదీల్లో ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో వెస్ట్ గోదావరి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ 2025-26 జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలు నిర్వహించింది.

ఈ పోటీల్లో జ్ఞానచాతుర్య, రామరష్మికప్రియ పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధించారు.

చాతుర్య 8-10 సంవత్సరాల విభాగంలో 200 మీటర్ల పోటీలో బంగారు పతకం, 500 మీటర్ల పోటీలో వెండి పతకం సాధించింది. అలాగే, రోడ్-4 పోటీలో వెండి పతకం సాధించింది.

అదేవిధంగా, రష్మికప్రియ 6-8 సంవత్సరాల విభాగంలో 200 మీటర్ల పోటీలో బంగారు, 500 మీటర్ల పోటీలో వెండి పతకం సాధించి మంచి ప్రతిభ కనబర్చి నవంబరు మొదటివారంలో కాకినాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై తల్లిదండ్రులకు,తాము చదువుకుంటున్న నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలుకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారు.అక్కాచెల్లెళ్లు జ్ఞానచాతుర్య, రామరష్మికప్రియ లు స్కేటింగ్లోనే కాకుండా కూచిపూడి నృత్యప్రదర్శనలోను తమ ప్రతిభ చాటుతున్నారు.చాతుర్య.రష్మికలను మరింత ప్రోత్సహిస్తూ పాఠశాల పరంగా, వ్యక్తగతంగా వారికి అన్నవిధాలా సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల డైరెక్టర్ చంద్రమోహన్ స్పష్టంచేశారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక 12వ వార్డు లో నివసిస్తున్న కర్రల భానుమూర్తి అనే వ్యక్తి మరణించడంతో వారికి భార్య సత్యవతి,కూతురు గాయత్రి శారీరిక మానసిక దివ్యాంగురాలు, కొడుకు మణికంఠ పోలియో వ్యాధితో బాధపడుతున్న వారి ఆర్థిక పరిస్థితిని చూసి వారికి పొట్నూరి ఫౌండేషన్ చైర్మన్,మాజీ వార్డు కౌన్సిలర్ పొట్నూరి అప్పన్న 50కేజీల బియ్యం,5 కేజీల ఉల్లిపాయలు, 3కేజీల కందిపప్పు,3ఆయిల్ పాకెట్స్,కొన్ని నిత్యవసర వస్తువులు ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు చేయూతనిస్తామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జివిఎస్‌విఆర్ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి పాల్గొన్నారు.

# ఏపి అక్వా కల్చర్ అభివృద్ధి అథారిటీ యాక్ట్‌లో రిజిస్ట్రేషన్లు జరగాలి




– టార్గెట్ పూర్తి చెయ్యని అధికారులను,అసిస్టెంట్లను సస్పెండు చేస్తానని హెచ్చరిక
– ఆక్వా చెరువుల ఆన్లైన్ ప్రక్రియలో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి ఆథారిటీ ఆక్ట్ ను ననుసరించి జిల్లాలోని ఆక్వా చెరువులు అప్పడా రిజిస్ట్రేషన్లు ప్రక్రియపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆక్వాసాగులో ఉన్న పది మండలాల్లో గ్రామాలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. కనీసం 50 శాతం పూర్తి చేయలేక పోయారని జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. టార్గెట్ పూర్తి చెయ్యని అధికారులను, అసిస్టెంట్లను సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి హెచ్చరించారు. ఇబ్బందులను ఏదుర్కొనేలా అధికారులు క్షేత్రస్థాయిలో మకాంవేసి టార్గెట్ వేగవంతం చేసి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా ఉన్న మండలాలు కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి, ఏలూరు,దెందులూరు, పెదపాడు, నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మొత్తం పది మండలాల్లో 1 లక్షా 49 వేల, 828 ఏకరాలు ఉండగా ఇప్పటివరకు 52,613 ఏకరాలు అప్పడా రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పూర్తి అయిందని, ఇంకనూ 97 వేలు 215 ఎకరాలు రిజిస్ట్రేషన్లు చెయ్యవలసి ఉన్నదని తెలిపారు.

యల్ పియం అప్డేషన్ వెంటనే చేసి గురువారం సాయంత్రానికి కనీసం 8వేలఏకరాలు రిజిస్ట్రేషన్ లోకి తీసుకువచ్చి ప్రగతి చూపించాలని ఆదేశించారు.ఆక్వా జోనేషన్ ప్రపోజల్ డేటా వెంటనే ఆన్లైన్ చెయ్యడం ద్వారా జోన్‌లోకి వచ్చే 22,905 ఎకరాలు వెంటనే ప్రాసెస్ చెయ్యాలని సూచించారు.కొల్లేరు భూములు వైల్డ్ లైఫ్ పరిధిలో ఉంటుంది కాబట్టి ఆ భూములు లైసెన్స్ ఇవ్వరాదని తెలిపారు.ఈ సమావేశంలో విజయవాడ మత్స్యశాఖ కమీషరు కార్యాలయం జాయింటు డైరెక్టరు షేక్.లాల్ మొహమ్మద్,జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, సహాయ సంచాలకులు బి.రాజ్ కుమార్, కె.రవికుమార్, మండల మత్స్యశాఖ అధికారులు, గ్రామాల మత్స్యశాఖ సహాయకులు, జిల్లా మత్స్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన 'దేశం' నేత నాయుడు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక ఏడవ వార్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం స్వాములకు భిక్షను తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భిక్షను ప్రారంభించి స్వయంగా స్వాములకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తున్న స్వాములకు తమ వంతుగా ఈ ఏర్పాట్లు చేసామని అన్నారు. అనంతరం ఆలయంలో భోజనం చేసినరామ్మోహన్ నాయుడు వైవిలంక, దర్భరేవులలో జరి గిన శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, నాయుడు అభిమానులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 20 మందికి లబ్ధిదారులకు రూ.21 లక్షలు సీఎం సహాయ నిధి

– ఆపదలో ఉన్నవారికి అభయ హస్తం : ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్ న్యూస్:**ఆపదలో ఉన్నవారికి అభయ హస్తంలా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగ పడుతుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బుధవారం భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ 20 విడతలో 20 మంది లబ్ధిదారులకు రూ 21,31,462 చెక్కులను ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఇప్పటికి వరకు భీమవరం నియోజకవర్గంలో 321 మందికి రూ 2,90,48,358లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామన్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్,ఏఐ హబ్ ఏర్పాటు చారిత్రాత్మకం

– ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కృషితో ప్రపంచ వేదికపై విశాఖ గూగుల్ ఏర్పాటైం దని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో అత్యుత్తమ ప్రాజెక్ట్ సాధించ గలిగారన్నారు.ఇది రాష్ట్రంలో అభివృద్ధి పథంలో మరో ముందడుగు అని అభివర్ణించారు. కొత్త సాంకేతికతలను అందిపుచ్చు కోవడంలో ముందున్న,కొత్త టెక్నాలజీలకు అనుగుణంగా ఏపీలో పార్శ్యాంశాలు రాబోతున్నాయని ఆశాభావం ప్రకటించారు. గూగుల్ డేటా సెంటర్, గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతంచేసి విస్తృత సేవలను అందించ బోతుందన్నారు. న్యూఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హోటల్లో విశాఖ ఏఐ హబ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ ప్రతినిధి బృందం నడుమ కీలక అవగాహన ఒప్పందం జరిగిందని తెలిపారు. ఏఐహబ్ కేవలం భారతదేశానికి,ఆంధ్రప్రదేశ్ కు సేవలు అందించడం మాత్రమే కాదు. ప్రపంచ వేదికపై భారత కీలక



పాత్రపోషించేలా చేస్తుందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అభివర్ణించారు.ఇది చారిత్రాత్మకమని చంద్రబాబు అంటేనే సాంకేతిక ప్రగతి అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.

## వరద బాధితులను ఆదుకున్న సోషల్ సర్వీస్ సెంటర్




**అంబేద్కర్ కోనసీమ జిల్లా /ఏలూరు, మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ గ్రామాలు వరదకు మునిగి పోవడంతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలకు ఏలూరు ఆర్‌సి ఎం ఆధ్వ ర్యంలోని సోషల్ సర్వీస్ సెంటర్ (ఎస్ఎస్‌సి) వితరణ చూపింది.ఎస్ఎస్‌సి సిబ్బంది క్షేత్రస్థాయిలో సందర్శించి ఈ విష యాన్ని ఏలూరు మేత్రానులు మోస్ట్ రెవ.డాక్టర్ పొలిమేర జయ రావు సూచనలు, సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్, ఏలూరు మేత్రా సన చాన్సిలర్, జ్యుడీషియల్ వికార్ రెవ.ఫాదర్ టి ఇమ్మానుయేల్ సలహా మేరకు అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ముంగండ, కందాల పాలెం,బొబ్బర్లంక గ్రామంలో దాదాపుగా 1550 మందికి పైగా ప్రజలకు ఉచిత మందుల పంపిణీ, నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, బియ్యం, వంట సరుకులు అందజేశారు. స్థానిక ముంగండ విచా రణ గురువులు సురేష్, కందాల పాలెం విచారణ గురువులు రాయ ప్ప,బొబ్బర్లంక విచారణ గురువులు బాల స్వామి మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయాన్ని అందించినటువంటి ఏలూరు మేత్రాసన పీఠాధిపతులు పొలిమేర జయ రావు తండ్రికి, సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ టి.ఇమ్మానుయేల్‌కి కృతజ్ఞ తలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సెయి ంట్ విన్సెంట్ డి పాల్ సొసైటీ సిసి ప్రెసిడెంట్, వారి బృందం టి.బాలస్వామి, పెద్దిరాజు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థసిబ్బందిడాక్టర్ ఎన్.కృపా నందం, ఎస్. కాసు పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని మాట్లాడినా అభివృద్ధి చేసి చూపిస్తాం




– గత ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ రోడ్ల దుస్థితి
– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా ,ఎన్ని మాట్లాడినా అభివృద్ధిచేసి చూపిస్తామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని అలివేరు గ్రామంలో రూ.42లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. దొరమామిడి నుండి అలివేలు వరకు రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు అయినట్లు ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని ప్రత్యేక నిధులు మంజూరు చేయమని కోరగా సానుకూలంగా స్పందించారని చెప్పారు.ముందుగా జల్లేరు జలాశయం డ్యాం నీటిని విడుదల చేశారు. ఈ నీటి ద్వారా 700 ఎకరాలకు సాగునీరు అందుతు ందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్, మైనర్ ఇరిగేషన్ డిఈ వరప్రసాద్, తహసిల్దార్ చలపతిరావు, ఎంపీడీవో కుంజా జ్యోతి, ఏపీఎం పద్మావతి, సిడిపిఓ పద్మావతి,ఎస్సై ఉమామహేశ్వర రావు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ మురళీకృష్ణ,ఎంపీటీసీ గోవింద రాజులు, జనసేన పార్టీ నాయకులు గడ్డ మణుగు రవి, మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు,గోపి తదితరులు ఉన్నారు.

# గూగుల్ డేటా సెంటర్‌తో ఉపాధి అవకాశాలు 'దేశం' ఇంచార్జ్ రామరాజు



మొగల్తూరు,మేజర్ న్యూస్ : విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. బుధవారం మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామ సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ పరిశ్రమను తీసుకువచ్చారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు 87వేల కోట్ల బడ్జెట్‌తో గూగుల్ డేటా సెంటర్ తీసుకువచ్చారన్నారు. ఈ సెంటర్ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు,సత్తినేని బాబ్జి, సత్తినేని సర్వేశ్వర రావు, జోగి రాధాకృష్ణన్, సత్తినేని త్రిమూర్తులు, చల్లా సుబ్రమణ్యం, సత్తినేని ఏడుకొండలు, ముచ్చర్ల సత్యన్నారాయణ, కౌర్ ముత్యాలరావు, జక్కంశెట్టి బాలాజీ, చినిమిల్లి వెంకట సాయి అనిల్, సత్తినేని మురళీ, నాగిడి రాంబాబు, చెల్లబోయిన వాసు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ



జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ : జీలుగుమిల్లిలో జాతీయ రహదారిపై ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను ఆపి పత్రాలను పరిశీలించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.ప్రజల భద్రతే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ, నిర్లక్ష్యంగా నడిపే డ్రైవర్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# వ్యవసాయ రంగంలో గొప్ప సృష్టి కర్తలు రైతులు



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : రైతులు వ్యవసాయ రంగంలో గొప్ప సృష్టి కర్తలని, వారి వ్యవసాయ అనుభవాన్ని పంచినప్పుడే విద్యార్థులకి వ్యవసాయం మీద అవగాహన ఏర్పడుతుందని వ్యవసాయ కళాశాల (రాజమహేంద్రవరం) ప్రిన్సిపాల్ డాక్టర్ డి శ్రీనివాస్ అన్నారు. మండలం లోని మల్లిపూడి గ్రామంలో గ్రామీణ రావ్ కార్యక్రమం క్రింద బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు 4 వ సంవత్సరం విద్యార్థుల వివిధ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషాత్మక తులనం కార్యక్రమం కింద సామాజిక పటం తో పాటు వివిధ పటాలను తయారు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కళాశాల నుండి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. శ్రీనివాస్‌తో పాటు, ప్రొఫెసర్ డాక్టర్ హెచ్ శ్రీనివాస రావు, కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎన్. మల్లికార్జునరావు, శాస్త్రవేత్త డాక్టర్ ఎ. శ్రీనివాసరావు హాజరయ్యారు,ఈ ఇంటర్న్ షిప్ లో కళాశాల విద్యార్థులు దర్శి జోయల్ అభినవ్, కె. సంతోష్ రావు, సి.హెచ్. యోగేష్,పి.యోగేశ్వర్ రావు,గ్రామస్తులు, రైతులు,గ్రామీణ పటాన్ని తిలకించి, సూచనలు, సలహాలు చేశారు.

# విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా సహకరించాలి






ఏలూరు,మేజర్‌న్యూస్: సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో జీవించేలా ప్రతీ ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం జాతీయ వైట్ కేన్ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ వద్ద ర్యాలీ ని కలెక్టర్ వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని వాటి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలన్నారు. అర్హులైన ప్రతీ దివ్యంగులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని, ఇంకా ఎవరైనా సంక్షేమ కార్యక్రమాల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఏలూరు కలెక్టరేట్ ఆవరణలోని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పిస్తే, తప్పక పరిశీలించి మంజూరు చేస్తామన్నారు.కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్, విజువల్లీ ఛాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.రాధ రాణి,ఏలూరు జిల్లా అధ్యక్షులు జి.డి.వి.ఎస్. వీర భద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. మదన్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్. కర్ణుడు, కోశాధికారి వై. రమేష్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ నుండి ప్రారంభమైన ర్యాలీ జన్మభూమి పార్క్ మీదుగా ఏటిగట్టు నుండి తిరిగి కలెక్టరేట్ కి చేరుకుంది.

# అబ్దుల్ కలాం జీవితం ఆదర్శప్రాయం



భీమడోలు,మేజర్ న్యూస్: సామాన్యునిగా జీవితాన్ని ప్రారంభించి, అత్యున్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ఆదర్శప్రాయమని,భీమడోలు ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు పిల్లి బ్రహ్మారావు అన్నారు.సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సంత మార్కెట్ లోని దాగ్యురే,అబ్దుల్ కలాం వేదిక వద్ద అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ, దేశానికి ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు రావడానికి అబ్దుల్ కలాం చేసిన కృషిగురించివివరించారు. రాష్ట్రపతిగా ఆయన అందించిన సేవలు గురించి తెలియజేశారు. యువతకు ఆదర్శంగా నిలచిన ఆయన స్ఫూర్తి ,ఆశయాల గురించి ప్రత్యేకంగా చెప్పారు. క్రమశిక్షణ, ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని లక్ష్య సాధన కోసం నిరంతరంగా ఆయన చేసిన కృషిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సంఘ నాయకులు డి. శ్రీరామ్, డి.డేవిడ్, పివిఆర్ మూర్తి, డి.శ్రీను, ఎ.వి.నాగరాజు పాల్గొన్నారు.

## గూగుల్ క్లౌడ్ సర్వీసులు రావడం చారిత్రక ఘటం



ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్రానికి గూగుల్ క్లౌడ్ సర్వీసులు రావడం చారిత్రక ఘట్టమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఐటీ మంత్రి నారా లోకేష్ దూరదృష్టి, కృషి, ప్రగతిశీల ఆలోచనల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో మరో గొప్ప విజయాన్ని సాధించిందన్నారు. గూగుల్ క్లౌడ్ పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ద్వారా ఐటీ రంగంలో విశేషమైన అభివృద్ధి జరగడంతో పాటు నిరుద్యోగ యువతకు సరికొత్త ఉద్యోగ అవకాశాలు, శిక్షణా అవకాశాలువిస్తృతంగా లభించనున్నాయ న్నారు. ఇది కేవలం పెట్టుబడి మాత్రమే కాదని,రాష్ట్ర టెక్నాలజీ భవిష్యత్తుకు నూతన దశను తెరుస్తున్న చారిత్రక అడుగు అని అన్నారు.గతంలో అమరావతి రాజధాని ప్రణాళికలోనే ఐటీ, ఇన్నోవేషన్, డిజిటల్ ఎకానమీపై నారా చంద్రబాబు నాయుడు వేసిన పునాదులు నేడు ఫలిస్తున్నాయని,ఈ సాఫల్యం దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమన్నారు.

## పోలీస్ టెన్నిస్ కోర్టు ప్రారంభించిన జిల్లా ఎస్పి శివ కిషోర్



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద గల గ్రౌండ్‌లో పోలీస్ టెన్నిస్ కోర్టు ను పోలీస్ సిబ్బంది శ్రమ దానంతో నిర్మించినటు వంటి టెన్నిస్ కోర్టును బుధవారం జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు. సిబ్బంది,సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఈ టెన్నిస్ కోర్టును జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు పర్యవేక్షణలో ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఆర్ ఐ .జి ఎస్ పి బి కుమార్ ఆర్ఎస్ఐ కే వెంకటేష్ ఆర్ఎస్ఐ ఎం.భాస్కరరావు ఆర్ఎస్ఐ అమలేశ్వరరావు ఏ.ఎస్.ఎస్ కానిస్టేబుల్ వి వరప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ 1251 బి సుగుణ రావు కానిస్టేబుల్ కే సూర్యచంద్రరావు పి.వి.రమణారావు, టి.ప్రతాప్,ఎం మురళీకృష్ణ హోంగార్డు జి చిన్ని హోం గార్డ్ కే శ్రీకాంత్ హోమ్ గార్డ్ కే సాయికుమార్ హోం గార్డ్ సిహెచ్ చింతయ్య ,హోంగార్డు వి.చంద్రతేజ శ్రమ దానంతో టెన్నిస్ కోర్టును నిర్మంచిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# కల్తీ మద్యం కుంభకోణానికి కూటమి పెద్దలే ఆధ్యులు

– వైసిపి రాష్ట్ర ఈసీ సభ్యులు,మేధావుల ఫోరం నేత సిఏ బివి రావు



కైకలూరు, మేజర్ న్యూస్ : కల్తీ మద్యం కుంభకోణానికి కూటమి పెద్దలే ఆధ్యులని వైసిపి రాష్ట్ర ఈసీ సభ్యులు,మేధావుల ఫోరం నేత సిఏ బివి రావు ఆరోపించారు. సి ఎ బివి రావు మాట్లాడుతూ టీడీపీ నాయకులు జనార్దన్ రెడ్డి,జనార్ధన రావుల కల్తీ మద్యపాన దందా రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన తర్వాత చంద్రబాబు,లోకేష్ నాలుక్కరు చుకున్నారు.వారి ప్రమేయం ఉంది కాబట్టే డైవర్షన్ రాజకీయాలు చేస్తూ బీసీ నేత జోగి రమేష్ పేరు జనార్దన్ రావుతో చెప్పించారు అనేది అందరికి తెలుసు. జోగి రమేష్ సత్యశోధన పరీక్ష సవాలు ప్రభుత్వం స్వీకరించాలని,వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం షాపులు నడిపి,44వేల బెల్టు షాప్‌లను మూసివేశారు.కూటమి ప్రభుత్వం రాగానే మద్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి,లక్ష బెల్టు షాపులకు తెరలేపారన్నారు.ఈకల్తీ మద్యం లిక్కర్ కుంభకోణం ను ప్రభుత్వం సి.బి.ఐకి అప్పగించాలి అని డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కల్తీ లిక్కర్ గుర్తించడానికి యాప్ ఉంది అని చెప్పన్నారు. అంటే కల్తీ మద్యం ఉంది అని ఒప్పుకున్నట్టే కదా. అయిన ప్పటికీ యాప్‌లో బీర్లు కల్తీఅని చూపిస్తున్నా యి అని మద్యపాన ప్రియులు చెప్తున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కల్తీ మద్యం విచారణ జరిపించాలని అన్నారు.

# సెప్టిక్ ట్యాంకు తోడు వాహనముల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార సంఘం లిమిటెడ్ ఏలూరు వారిచే ఎన్ ఎస్ కె ఎఫ్ డిసి పథకము 2023-24 సం.లో స్వచాంద్ర కార్పొరేషన్, మున్సిపల్ కమీష ్నర్ వారిచే ఎంపికైన అభ్యర్థులకు అందజేయబడిన సెప్టిక్ ట్యాంకు తోడు మెషిన్లు కేటాయింపునకు దరఖాస్తులు కోరుతున్నట్టు ఏలూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.ముక్కంటి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో భీమవరం వారికి కేటాయించిన వాహనపు లబ్దిదారులు ఈ కార్యాలయమునకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించనందున సదరు వాహనములను కార్యాలయంకు తిరిగి అప్పగించుటకు అంగీకరించి యున్నారు.కావున షెడ్యూల్డ్ కులములకు చెందిన ఆసక్తి కలిగిన (5) గురు గ్రూపు సభ్యులకు అనగా ఏలూరు కార్పొరేషన్, జంగారెడ్డిగూడెం, చింతల పూడి, నూజివీడు మున్సిపాలిటీలకు చెందిన అభ్యర్థులు ద్వారా సదరు వాహనమును కేటాయించుటకు దరఖాస్తులు కోరుతున్నట్టు వివరించారు. కోరుతున్నట్టు వివరించారు. ధరఖాస్తుతో పాటుగా జతపరచ వలసినవి 1,(5) గురు గ్రూపు సభ్యుల ఆధార్, రేషన్ కార్డుల నకళు ు.2, (5) గురు గ్రూపు సభ్యుల కుల ధృవీకరణ పత్రముల నకళ్ళు.3,సంబంధిత మున్సిపల్ కమీషనరు నుండి మురుగు శుద్ది పనులు చేయుచున్నట్లుగా ధృవీకరణ పత్రము. 4,(5) గురు గ్రూపు సభ్యులలో ఒకరికి తప్పనిసరిగా హెవీ డ్రైవింగు లైసెన్స్ ఉండాలని తెలిపారు. 57 సం.ల సర్వీసు కలిగిన ప్రభుత్వ ఉద్యోగి హామీ పత్రము ఉండా లని, ఆసక్తి కలిగిన యస్.సి. కులమునకు చెందిన అభ్యర్థులు పైఉదహరించిన నకళ్ళుతో ఈ నెల 18 వ తేదీలోగా పూరించిన ధరఖాస్తులను యస్.సి.కార్పొరేషన్, ఏలూరు కార్యాలయపు పనివేళలలో అందజేయ వలసినదిగా ఆయన కోరారు.

## జోగులంబ అమ్మవారి ఆలయంలో టిడిపి నేతలు పూజలు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గద్వాల్ జిల్లా అల్లంపుర్‌లో 5వ శక్తిపీఠం జోగు లాంబ అమ్మవారిని బుధవారం ఉదయం దర్శించుకు న్నారు. ఈ క్రమంలో గోపాల పురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి ధర్మరాజు,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్,మండల టిడిపి అధ్యక్షులు లంక సత్యనారాయణ,సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు,పార్టీ నాయకులు ముళ్ళపూడి ద్వారా జీ చౌదరి, వున్నారు.

## శరవేగంగా రహదారి మరమత్తు పనులు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న భీమడోలు నుండి ద్వారకాతిరుమల ప్రధాన రహదారి మరమతు పనులను స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులు శరవేగంగా పనులు ప్రారంభించారు.కర్నూల్ లో ప్రధాని సభ ఏర్పాటును పరివేక్షిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ భక్తులకు ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగ కుండా మరమ్మతులు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.శాసనసభ్యులు ప్రత్యేక కృషికి ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను శాంతినగర్‌లో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ సందేశం ఇస్తూ కలలు కనండి,ఆ కలలు సాకారం అయ్యేవరకూ పట్టు వదలకుండా ప్రయత్నించండి అంటూ యువతలో స్ఫూర్తి నింపిన మహనీయుడు అబ్దుల్ కలాంఅన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, తమిళ నాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి కృషితో పట్టుదలతో అత్యున్నత శిఖరాలకు ఎదిగిన అబ్దుల్ కలాంని యువత ఆదర్శంగా తీసుకోవా లన్నారు.ఈ వేడుకల్లో కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీనేతలు కలాం చిత్రపటానికి నివాళి అర్పించారు.

## భర్తపై భార్య ఫిర్యాదు

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: తన భర్త ఉండ్రాజవరపు రాజశేఖరం మానసికంగా, శారీరకంగా, అధిక కట్నం కోసం వేధిస్తున్నాడని బుధవారం ఉండ్రాజవరపు సౌజన్య యువతి జంగారెడ్డిగూడెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె స్థానిక దళిత పేటలో నివాసం ఉంటుంది.కాగా భర్త రాజశేఖరం లింగపాలెం మండలం పాశ్చానగరం గ్రామంలో నివాసం ఉంటున్నాడు.ఈ కేసును స్టేషన్ రైటర్ బాబురావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ‘నర్సాపురం’లో ఇప్పటి వరకు రూ.2కోట్ల 38 లక్షలు సిఎం సహాయ నిధి

**- జనసేన ఉమ్మడి ప.గో.జిల్లాల సహాయ కార్యదర్శి బందెల రవీంద్ర వెల్లడి**



**నరసాపురం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయ నిధి రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తీసుకువచ్చినట్లు జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల సహాయ కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ సీనియర్ నాయకులు బందెల రవీంద్ర తెలిపారు. నియోజకవర్గంలో మొగల్తూరు, నరసాపురం మండలాలతో పాటు మున్సిపాలిటీలో ప్రమాదాలలో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు, అనారోగ్యాలకు గురై ఆర్థికంగా చిదిగిపోయిన కుటుంబాలకు బొమ్మిడి నాయకర్ ఆసరాగా ఉంటున్నారని ఆయన తెలిపారు. బుధవారం మండలంలోని రుస్తుం బాధలో గల రవీంద్ర నివాసంలో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో రూ.2కోట్ల 38 లక్షల 16 వేల 76 రూపాయలను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొంది బిల్లులను ప్రభుత్వానికి పంపితే కనీసం 50 శాతానికి తగ్గకుండా నిధులను మంజూరు చేయించారన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ సంప్రదాయానికి ముగింపు పలికి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సహాయ నిధి అందజేయడం నాయకర్ ప్రారంభించారన్నారు.

## ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ కార్యక్రమం



కుక్కునూర్,మేజర్ న్యూస్ : జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం కుక్కునూరు మండల కేంద్రంలోని హై స్కూల్ నందు ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతిరోజు భోజనం చేసేముందు, చేసిన తర్వాత ఏదైనా తినుబండారాలను చేతితో తీసుకుని తినే ముందు తిన్న తర్వాత చేతులను శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని,మూత్ర విసర్జన ,మల విసర్జన చేసిన తర్వాత కచ్చితంగా చేతులను సబ్బుతో కడుకోవాలని,శుభ్రం చేసుకుంటే అతిసారము శ్వాస కోశ సంబంధిత వ్యాధులు మొదలైన ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని అలా ప్రతి ఒక్కరూ పాటించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఈ వీరస్వామి ఎంఆర్‌సి రమేష్ ప్రధానోపాధ్యాయుడు సత్య శ్రీనివాస్ పిడి ప్రసాద్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేత వడ్డీ రఘురాంను కలిసిన నాయకులు



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం కొండేపాడు గ్రామం నుంచి వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం (ఆక్వా) వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడుతో సమావేశమయ్యారు. స్థానిక పరిస్థితులు నాయ కులు యోగక్షేమాలు వడ్డీ రఘురాం అడిగి తెలుసుకున్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తేరా ప్రసాద్‌కు డీఈవో సత్కారం





ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా డీఈవో కార్యాలయంలో, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకట లక్ష్మమ్మ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతతేరా ప్రసాద్‌ను అభినందించారు.యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి. రవికుమార్, జిల్లా ఆడిట్ కన్వీనర్ బంటు.మోహన్ రావు, జిల్లా సీఈవో బోర్డు సెక్రటరీ అంగులూరు. సర్వేశ్వరరావు,అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్‌బి పని కుమార్,తలాడ. అరుణ ఉపాధ్యాయురాలు,ఘనంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తేర.ప్రసాద్‌ని అభినందించి సన్మానించారు.ఉంగుటూరు మండల జిల్లా యుటిఎఫ్ నాయకులు సత్కరించారు.జిల్లా విద్యా శాఖ అధికారి లక్ష్మమ్మ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్లు మీరు ఒక్కరే ఎన్నిక కావడం చాలా గర్వించదగిన విషయం అన్నారు.సింగపూర్ కూడా వెళుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామీణ మహిళా స్టార్టప్‌ను ప్రారంభించిన గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్






**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** మదర్లీ ప్రైవేట్ లిమిటెడ్ గ్రామీణ మహిళా స్టార్టప్ ప్రాజెక్ట్‌లో భాగంగా 2025 అక్టోబర్ 15న గ్రామీణ మహిళా స్టార్టప్‌ను గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్‌ను స్థాపించారు. ఇందులో భాగంగా ఒక ప్రమాదంలో భర్త చనిపోయి, ఇద్దరు పిల్లలతో బాధపడుతున్న వెంకటలక్ష్మి అనే ఒంటరితల్లికి 6నెలలు ఆర్థికంగా సహాయం చేసారు. ఒంటరి తల్లి స్వయం సమృద్ధికి సహాయం చేయడానికి మేము ఆమె కోసం ఒక చిన్న దుకాణాన్ని ఏర్పాటు చేసామని, ఆమె కోసం మేము స్టాక్ కూడా కొనుగోలు చేశామని గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ దాతలు మద్దతు అనిర్వచనీయమని అన్నారు. ఈ దుకాణానికి ప్రధాన దాతలు అవినాష్ 30వేలు రూపాయలు రాజా గాయత్రిలు 15వేలు, రాధిక 10వేలు రూపాయలు,వాణి 10వేల రూపాయలు విరాళంగా శ్రీను ఆమె స్టాక్ కోసం 5వేల రూపాయలు స్పాన్సర్ చేసినట్లు గ్లోబల్ సపోర్టు ఆర్గనైజేషన్ ఫౌండర్ చెన్న త్రికళ తెలియజేశారు. గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు చెన్న త్రికళ, బ్రహ్మాజీ, చెన్న జనార్ధన్ రావు, ప్రకాష్ టీచర్ కార్యక్రమానికి హాజరయ్యారు. బుధవారం ఒంటరి తల్లి స్టార్టప్‌ను ప్రోత్సహించే బహుమతి డబ్బును విరాళంగా ఇచ్చినందుకు మండ బ్రహ్మాజీకి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు,వారి కుటుంబాలకు సహాయం చేయడానికి మద్దతు అవసరమైన 3వేలు మంది మహిళలను మేము గుర్తించారు. మాకుప్రభుత్వం,మైక్రోసాఫ్ట్, టిసిఎస్, యాక్సెంచర్, విప్రో, అమెజాన్ వంటి బహుళజాతి సంస్థల సిఎస్ఆర్ బృందాల మద్దతు అవసరం ఉందని ఈ ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి వ్యక్తులు, సమూహాలను మేముస్వాగతిస్తున్నామని తెలిపారు. స్టార్టప్‌లను స్పాన్సర్ చేయడానికి ఆసక్తి ఉన్న ఎవరైనా 91333 04555 నంబర్‌కి సంప్రదించాలని త్రికళ కోరారు.

## జీఎస్టీ తగ్గింపుతో టూరిజం అభివృద్ధి : ఎంపీడీవో వీరభద్రరావు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్ధి, పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ తగ్గించాయని, దీనివల్ల టూరిజం అభివృద్ధి అవుతుందని ఎంపీడీవో వీరభద్ర రావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పట్టణంలోని రెస్టారెంట్లు, లాడ్జిల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్ర రావు మాట్లాడుతూ నిత్యవసర సరుకులు, హోటల్ రూమ్ లపై జీఎస్టీ బాగా తగ్గిందన్నారు. 12 శాతం ఉండే జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించినట్లు తెలిపారు. కుటుంబ భోజన ఖర్చులపై గతంలో విధించే 12 శాతాన్ని ఐదు శాతానికి తగ్గించినట్లు తెలిపారు. టూరిస్ట్ బస్సులు, ఆపరేటర్లపై ఉండే 28 శాతం జీఎస్టీని 18 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ కి సంబంధించిన బ్రోచర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆనంద సుధాకర్, శరణ్య, వర్షిత, విజయ్ కుమార్, రమా సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీకి ఎంపికైన ఛాంబర్స్ విద్యార్థి



పాలకొల్లు, మేజర్ న్యూస్ : ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజి లో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్స్‌లో పాల కొల్లు ఛాంబర్స్ జూనియర్ కాలేజి ఇంటర్మీ డియట్ సెకెండియర్ ఎమ్.పి.సి, విద్యార్థి చౌదరి కార్తిక్ కుమార్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పాల్ కారుమూరి బాబ్జీ తెలిపారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ తమ విద్యార్థి ఈ పోటీలలో ఓపెనింగ్ బాట్స్ మాన్‌గా ఆడతాడని తెలియజేశారు. ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థిని కళాశాల ఛైర్మన్ కె.వి.ఆర్. నరసింహారావు, సెక్రటరీ కరస్పాండెంట్ కెవి సీతారామరాజు, డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వేంకటేశ్వరరావు, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కె.బాబ్జీ అభినందించారు.

# జిఎస్‌టి తగ్గడంతో పర్యాటక రంగం సేవలు వినియోగించుకోవాలి






భీమడోలు,మేజర్ న్యూస్: పర్యాటక రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో, తగ్గిన జిఎస్టి తో ధరలు కారణంగా మరింతమంది ఈ రంగం సేవలను వినియోగించుకునే అవకాశం ఉందని, వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు లోని పర్యాటకులను ఆదరిస్తున్న , మార్గ మధ్యంలో వారు సేద తీరేందుకు సహకరిస్తున్న జాతీయ రహదారిపై గల సాయిబాబా గుడి వద్ద జిఎస్టి అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎ.ఎం.సి ఛైర్మన్ శేషగిరి తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, జీఎస్టీ తగ్గిన కారణంగా పర్యాటక, దాని అనుబంధ శాఖల అభివృద్ధికి, పర్యాటకులను ప్రోత్సహించే క్రమాన్ని వివరించారు. అనంతరం భీమడోలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

– విద్యార్థుల వినూత్న కార్యక్రమం

–భీమడోలు హై స్కూల్ విద్యార్థులు జీఎస్టీ పై నిర్వహించిన వినూత్న కార్యక్రమం పలువురుని ఆకట్టుకుంది. దీనిలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, సహ ఉపాధ్యాయులు అహమ్మద్ పర్యవేక్షణలో విద్యార్థులు విద్య, ఆరోగ్యం ,వ్యాపార రంగాలలో తగ్గిన జిఎస్టి కారణంగా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఇదే క్రమంలో తగ్గిన జీఎస్టీ ని బాధ్యులు అమలు చేయని కారణంగా ప్రజలు పడుతున్న ఇక్కట్లు వారు తెలియజేశారు. ఈ క్రమంలో విద్యార్థులు బాధ్యులను ప్రశ్నించి సదరు లోపాలను సరి చేసే విధానాల గురించి, ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలపై ప్రదర్శించిన లఘు నాటికలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## గూగుల్‌తో ఒప్పందంపై కూటమి నాయకులు హర్షం

– సీఎం చంద్రబాబు ,మంత్రి లోకేష్ కృషి ఫలితం అని ప్రశంసలు



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ క్లౌడ్ సర్వీసులు రావడం చారిత్రక ఘట్టమని అన్నారు. టిడిపి నాయకుడు వీరమల్లు నర్సింహారావు ఆధ్వర్యంలో కైకలూరు కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఫంక్షన్ హాలు నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్ దూరదృష్టి, కృషి ,ప్రగతిశీల ఆలోచనల ఫలితంగానే అంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో మరో గొప్ప విజయాన్ని సాధించిందన్నారు. గూగుల్ క్లౌడ్ పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ద్వారా ఐటీ రంగంలో విశేషమైన అభివృద్ధి జరగడంతో పాటు నిరుద్యోగ యువతకు సరికొత్త ఉద్యోగ అవకాశాలు,శిక్షణా అవకాశాలు విస్తృతంగా లభించనున్నాయన్నారు. మాజీఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు మాట్లాడుతూ అంధ్రప్రదేశ్ టెక్నాలజీ భవిష్యత్తుకు నూతన దశను తెరుస్తున్న చారిత్రక అడుగులు వేస్తూ గతంలో అమరావతి రాజధాని ప్రణాళికలోనే ఐటీ, ఇన్నోవేషన్,డిజిటల్ ఎకానమీపై నారా చంద్రబాబు నాయుడు వేసిన పునాదులు నేడుఫలిస్తున్నాయి అన్నారు. రాబోయేరోజుల్లో వేలాది కొత్త ఉద్యోగాలు, సాంకేతిక అవకాశాలు రాష్ట్రంలోకి వస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనబోయిన విజయలక్ష్మి, వీరబత్తినసుధా,పెనుమత్స శ్రీనాథరాజు,మాల్యాద్రి,పూల రాజి, పోలవరపు లక్ష్మి రాణి, మహమ్మద్ జానీ,వాసుమరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని జిన్నూరు గ్రామ పూజారి అప్పారావు మృతి






**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** నర్సాపురం కెనాల్ రోడ్డు నందు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అతి వేగంగా వస్తున్న లారీ మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, వివరాల్లోకి వెళితే జున్నూరు గ్రామానికి చెందిన శివకోటి అప్పారావు (60)సంవత్సరాలు పోడూరు మండలం జిన్నూరు గ్రామం నందు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో పూజారిగా చేస్తున్నారని పోలీసులు తెలిపారు, కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యత



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : బాల్య వివాహాలను అరికట్టడం అందరి బాధ్యతని,ఇందుకు అందరూ తమ వంతు సహాయం అందించాలని మండల డిప్యూటీ తహసీల్దార్ ఎలియమ్మ అన్నారు. బుధవారం సాయంత్రం పెనుమంట్ర జడ్పీ హైస్కూల్‌లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో మండలం లోని 6 నుంచి 10వ తరగతి బాలికలకు –బాలల హక్కులు, బాలికలపై జరిగే లైంగిక వేధింపులను ఎలా నివారించాలి, బాల్య వివాహాలు జరగడానికి కారణాలు గురించి పాల్గొన్న వక్తలు వివరించారు. బాల్య వివాహాలు,వాటి వలన కలిగే దుష్ఫలితాలు వాటిని ఏ విధంగా నివారించవచ్చని మీరు భావిస్తున్నారు అనే అంశాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలు గా నిలిచిన విద్యార్థినులకు ఈ సందర్భంగా బహుమతులు అందించారు. ప్రతీ పాఠశాల లో ఉపాధ్యాయులు డౌట్స్ సజెషన్స్ బాక్స్ ఏర్పాటు చేసి,బాలికల సందేహాలకు వెంటనే వారి సూచనలను అందించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏ కృష్ణకుమారి,గ్రామ సర్పంచ్ టిప్రియాంక, ఉప సర్పంచ్ భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు,పాఠశాల ప్రాధానోపాధ్యాయిని లింగం శారద, అంగన్వాడీ సూపర్వైజర్లు పి.వర లక్ష్మి,ఎస్.వెంకట లక్ష్మి,స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు,బాలికలు పాల్గొన్నారు.